# హెచ్ఐవీ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదు

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య వెల్లడి**

4లో



నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం | 02 డిసెంబర్ 2024 | పేజీలు 8

### ఫెంగల్ తుఫాన్‌తో..

# గిరిజనుల ఆందోళన



- నీట మునిగిన పాలూరు, సైదాపురం గిరిజన కాలనీలు
- పెనుగాలులతో గజగజ వణుకుతున్న కాలనీవాసులు
- తుఫాన్ దాటికి ఇంటిలోకి చేరిన వరద నీరు
- నిత్యవసరాలు తడవడంతో అవస్థలు

**సైదాపురం, మేజర్‌న్యూస్ :**

బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాన్ శనివారం రాత్రి మహాబలిపురం కరైకల్ వద్ద బలహీనపడి తీవ్ర వాయుగుండంగా కొనసాగుతుంది. సైదాపురం మండలం పాలూరు, సైదాపురం గిరిజన కాలనీ జలమయంగా మారడంతో పూరె గుడిసెలలో నివాసముంటున్న ప్రజలు అవస్థలు పడుతున్నారు. అధికారులు, నాయకులు ఎవరూ పట్టించుకోలేదంటూ గిరిజన కాలనీవాసులు వాపోతున్నారు. ఆదివారం ఉదయం అత్యంత భారీ వర్షాలు కురవడంతో ఇంట్లోకి నీరు చేరడంతో బిక్కుబిక్కుమట్లూ

-మిగతా 2లో

## ఆదిపత్య పోరు కోసమే..

# హాసిని హత్య



**12 మంది అరెస్టు - జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ వెల్లడి**







**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :**

ఆధిపత్య పోరు కోసమే హిజ్రాని హత్య చేసినట్లు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. ఈ కేసులో 12 మందిని అరెస్ట్ చేసినట్లు ఆయన వెల్లడించారు. ఆదివారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇద్దరు హిజ్రాలు మధ్య జరిగిన గొడవల కారణంగానే ఈ హత్య జరిగినట్లు ఎస్పీ వెల్లడించారు. 12వ మైలు దొరతోపుకు చెందిన ఇల్లపు వంశీకృష్ణ, ములకత్తాటి రాము, కార్తీక్, సుబ్రమణ్యం, మస్తాన్ వల్లి, వెంకటాద్రి, కొత్తపల్లి రాజేష్, గురునాథం నరసింహం, నెల్లూరు వంశీ, ఊటుకూరు సీల, అలేఖ్య, భూపతిలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. విడవలూరు మండలంలోని పార్లపల్లి గ్రామంలో మహాలక్ష్మీ అమ్మవారి విగ్రహ ప్రతిష్టకు వెళ్లి వస్తుండగా రాత్రి 10 గంటల సమయంలో టపాతోపు రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద హాసిని కార్‌ను అడ్డంపెట్టి హత్య చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన సీఐ సురేంద్ర బాబు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఆదిపత్య పోరుతోనే హిజ్రా హాసినిని హత్య చేసినట్లు తెలిపారు. సమావేశంలో డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, ఎస్ఐలు పాల్గొన్నారు.

### వ్యాసరచన పోటీల విజేతలకు

# బహుమతులు ప్రదానం



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

గిరిజన యోధుడు బిర్సా ముండా పోరాట పటిమను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులంతా జీవితాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ పిలుపునిచ్చారు. గిరిపుత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్ప గుడి సమీపంలోని గుర్రం బాబయ్య కళ్యాణ మండపంలో వ్యాసరచన పోటీల విజేతలకు ఆదివారం బహుమతులను అందజేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి.. బిర్సా ముండా, వెన్నెలకంటి రాఘవయ్యల చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మేయర్ స్రవంతి జయవర్ధన్, ఐటీడీఏ స్టేట్ జాయింట్ డైరెక్టర్ యాకసిరి వెంకటేశ్వర్లు, ఉలవపాడు జెడ్పీటీసీ అరుణ, ఎన్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షులు పులి చెంచయ్యలు పాల్గొన్నారు. అతిథులను కార్యక్రమ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. గిరిజన యోధుడు బిర్సా ముండా జీవిత చరిత్రపై

-మిగతా 2లో

# ప్రశాంతమ్మా.. మా సమస్యను పరిష్కరించమ్మా !

**సుబ్బారెడ్డి నగరవాసులు ఆవేదన**



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :**

బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని సుబ్బారెడ్డి నగర్‌లో చెరువులను తలపిస్తున్న రోడ్లు గత ఐదు సంవత్సరాల నుండి అక్కడ ప్రజలు, స్కూలుకు వెళ్లే పిల్లలు, వాహనదారులు, పాదాచారులు ఇబ్బంది పడుతున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే గత ప్రభుత్వంలో సుబ్బారెడ్డి నగరవాసులు.. ఉన్న డ్రైనేజీ మాకు చాలు, కొత్త డ్రైనేజీ మాకు వద్దు అని మొంపెట్టుకున్నా.. పోలీసులను పెట్టి మరి ఆ ఏరియా కౌన్సిలర్ కంట అనంతమ్మ, నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి అక్కడ డ్రైనేజీ నిర్మించడంతో సమస్య కాస్త పెద్ద సమస్యగా మారింది. అయితే వర్షం వచ్చినప్పుడల్లా ఎక్కడ నీళ్లు అక్కడే నిల్వ ఉన్నడంతో దుర్గంధమైన దుర్వాసనతో అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు, చిన్నపిల్లలు వివిధ రకాల జబ్బున బారిన పడుతూ ఇబ్బందులకు గురవుతున్నారు. అంతే కాక రోడ్డుకి ఒక పక్కనే డ్రైన్ ఉండడం రోడ్డుకి అవతల వైపు నివాసం ఉంటున్న ప్రజలు ఇంటి మరుగు నీరు డ్రైనేజీలోనికి పోవడం కోసం పైపులు వేయడం వల్ల మూడు అడుగుల స్పీడ్ బ్రేకర్స్ ఏర్పడ్డాయి. ఆ వీధిలో ఏ వాహనం పోవాలన్నా.. వీలు లేకుండా ఇంటి ఇంటికి స్పీడ్ బ్రేకరు వేసినందుకు ఏ చిన్న వాహనం పోవాలన్నా, చాలా కష్టంగా ఉందని, ఇబ్బంది పడుతున్నామని వాహనదారులు అంటున్నారు. ఇకనైనా మన కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్పందించి.. మా సమస్యను తీర్చాలని సుబ్బారెడ్డి నగరవాసులు కోరుకుంటున్నారు.

# ఆత్మకూరులో అభివృద్ధి కోసం ఎదురుచూపులు

## నూతన పాలకులపై ఆశలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో అభివృద్ధి జరిగేనా, పరిశ్రమలు వచ్చేనా, పెండింగ్ పనులు పూర్తయ్యేనా అనే చర్చలు జోరుగా సాగుతుండేవి కాస్తా ఎన్నికలు జరిగిన నూతన పాలకులు రావడంతో వారిపై గంపెడాశలు పెట్టుకున్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చి ఐదేళ్ళు గడిచినా ఇక్కడ ఎలాంటి అభివృద్ధి జరగలేదన్న అభిప్రాయం జనాల్లో అధికంగా ఉంది. కాగా 2022 ఫిబ్రవరి వరకు ఇక్కడ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన మేకపాటి గౌతంరెడ్డి రాష్ట్ర మంత్రివర్గంలో కీలకశాఖలకు ప్రాతినిధ్యం వహించగా అప్పటివరకు పెద్దగా అభివృద్ధిలేకున్నా ఈరేండేళ్ళలో పరిశ్రమలు రాగలవని, రోడ్లు బాగుపడగలవని, పెండింగ్ పనులు పూర్తికాగలవని, మున్సిపాలిటీ అభివృద్ధి చెందగలదని అందరూ ఎంతో ఆశతో ఉండేవారు. అయితే ఆయన ఫిబ్రవరిలో గుండెపోటుకు గురై అకస్మాత్తుగా మృతిచెందారు. 2022 జూన్‌లో ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు జరుగగా గౌతంరెడ్డి సోదరుడు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆయన రాజకీయ వారసుడుగా రాజకీయ రంగ ప్రవేశం చేసి అధికార వైకాపా అభ్యర్థిగా పోటీచేసి అత్యధిక మెజారిటీతో విజయం సాధించి తన అన్న గౌతంరెడ్డి ఆశయసాధనకు కృషిచేస్తానని, ఆగిన పనులు పూర్తిచేస్తానని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన భరోసా మేరకు ఈనియోజకవర్గ ప్రజల ఆకాంక్షలు తీరుస్తానని, అభివృద్ధిపరుస్తానని విక్రమ్‌రెడ్డి హామీ ఇచ్చినా ఏమాత్రం నెరవేరలేదు. ఆయన రాజకీయాలకు కొత్త కాగా తండ్రి రాజమోహన్‌రెడ్డి సూచనలు, సలహాలతో పాటు స్వల్పకాలంలోనే తగిన అవగాహన పెంపొందించుకోవడం, గడప గడపకు మన ప్రభుత్వం తదితర కార్యక్రమాల ద్వారా అధికంగా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ముందుకు సాగినా ఆశించిన ఫలితాలు లేనేలేవు. గౌతంరెడ్డి రెండవ దపా ఎమ్మెల్యేగా ఇక్కడ గెలిచి రాష్ట్ర ఐటి, పరిశ్రమలు,వాణిజ్య తదితర శాఖల మంత్రిపదవి పొందారు. నారంపేట వద్ద పారిశ్రామిక పార్కును, ప్లాస్టిక్ పరిశ్రమను ఆయన మంజూరుచేయించారు. పార్కువద్ద పనులు జరుగుతుండగా ఇక్కడ మంజూరైన పరిశ్రమను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కడపజిల్లా బద్వేలుకు తరలించారు. గౌతంరెడ్డికి అత్యంత సన్నిహితుడైన ముఖ్యమంత్రి ఈపరిశ్రమను తరలించడం విశేషం, ఇక నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలకు సోమశిల నీటిని ఇవ్వడం, రోడ్లు బాగుచేయడం, ఆత్మకూరు మున్సిపాలిటీలో రోడ్లు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, ఏఎస్‌పేట పర్యాటకకేంద్రంగా ప్రకటింపజేయడం, పరిశ్రమలు ఏర్పాటు చేయించడం జరగలేదు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణాలు ఏళ్ళతరబడి పెండింగ్‌లో ఉన్నాయి. స్టేడియం నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయింది.



పార్కు, మినీట్యాంక్‌బండ్, రింగ్‌రోడ్డు ఊహాచిత్రాలకే పరిమితమై ఉన్నాయి. నిర్మాణంలో ఉన్న జగనన్నకాలనీ గృహాలు లక్ష్యం మేరకు జరగడంలేదు. పల్లెల్లో గృహాల మంజూరు ఇటీవలనే జరుగగా అవి ఎప్పటికి పూర్తవుతాయో చూడాల్సి ఉంది. చెరువుల అభివృద్ధి జరగలేదు. మున్సిపాలిటీలో రోడ్లు, సైడుకాలువల పనులు జరగలేదు. సోమశిల రోడ్డునుండి ఆర్టీసీ డిపోవరకు డబుల్‌రోడ్డు నిర్మాణం పెండింగ్‌లోనే ఉంది. ఆత్మకూరు బైపాస్‌రోడ్డు మరమ్మత్తులకు నోచుకోవడం లేదు. సంగం బ్యారేజి నిర్మాణం పూర్తికాలేదు. నడికుడి-శ్రీకాళహస్తి రైలు మార్గం పురోగతి లేదు. మర్రిపాడు మండలంలో పరిశ్రమ ఏర్పాటు యోచన ఊసే లేకుండా ఉంది. సోమశిల ప్రాజెక్టు ఆఫ్రాన్ దెబ్బతిని రెండేళ్ళయినా మరమ్మత్తులు జరగలేదు. ఆత్మకూరు పట్టణంలో పారిశుధ్యమెరుగుకు నూతనపాలకవర్గం ఏర్పడినా ప్రత్యేక నిధులు మంజూరు లేదు. కనీసం ఏళ్ళతరబడి బ్లీచింగ్ కూడా చల్లేపరిస్థితి లేని మున్సిపాలిటీగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో విక్రమ్‌రెడ్డి జగన్మోహన్‌రెడ్డి భరోసాతో వీటన్నింటికి పరిష్కారం చూపగలరని అందరూ కొండంత ఆశలు పెట్టుకోగా ఏమాత్రం జనాల ఆశలు తీరలేదు. స్వంతంగా తమ అన్న పేరుతో ఎంజిఆర్ ట్రస్ట్ ఏర్పాటుచేసి ఆత్మకూరు పట్టణంలో స్వంతనిధులు 4.5కోట్ల రూపాయలతో అధునాతనంగా బస్‌స్టాండు నిర్మించారు. ఆత్మకూరు అభివృద్ధి ఫోరమ్ కూడా ఏర్పాటు చేశారు. అటు ప్రభుత్వం ద్వారానే కాకుండా ఈరెండు సంస్థల ద్వారా ఈనియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని, యువత, విద్యార్థులకు నైపుణ్యాలు పెంచేందుకు ప్రత్యేకంగా కృషిచేయాలన్న సంకల్పంతో ఉన్నా ఆ నిర్ణయాలు జరగకుండానే ఎన్నికలు రావడం, ఓటమి చెందడం తెల్సిందే. ఆత్మకూరు అభివృద్ధిప్రదాతగా పేరుగాంచిన ఆనం రామనారాయణరెడ్డి ఇక్కడ ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించడంతోపాటు రాష్ట్రమంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు. ఇక ఈసమస్యలన్నీ ఆయన తీర్చగలరన్న ఆశలతో జనాలు ఉన్నారు.

## ఆకాశదీప ఉద్వాసన..



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం దుర్గామిట్ట నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నందు కార్తీక మాసం సందర్భంగా చివరి రోజు ఆకాశదీప ఉద్వాసన, పోలీ స్వర్గపూజ కార్యక్రమం దీపాలతో అత్యంత వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సతీమణి సుజిత ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### వ్యాసరచన పోటీల విజేతలకు

## బహుమతులు ప్రదానం

*(మొదటి పేజీ తరువాయి)*

నగర వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లోని గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు గతవారం వ్యాసరచన పోటీలను నిర్వహించామని తెలిపారు. పోటీలకు పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని తమలోని సృజనాత్మకతను ప్రదర్శించారని సంతోషం వ్యక్తం చేశారు. వారి నుంచి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను విజేతలుగా ఎంపిక చేశామని తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ఎదిగేందుకు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడుతాయని మేయర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గిరిపుత్ర ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృత పరచాలని మేయర్ ఆకాంక్షించారు. అనంతరం వ్యాసరచన పోటీలలో విజేతులైన విద్యార్థులకు డిక్షనరీలు, నోటు పుస్తకాలు, ప్రశంసా పత్రాలను అతిథులు ప్రదానం చేశారు.

## ఫెంగల్ తుఫాన్‌తో.. గిరిజనుల ఆందోళన

*(మొదటి పేజీ తరువాయి)*

బతుకుతున్నామని, చిన్న పిల్లలు, వృద్ధులకు తాగునీరు, ఆహారాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాన్ తీవ్రంగా ఉండడంతో పూర్తి జలమయమయ్యే అవకాశాలు ఉన్నందున సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలంటూ.. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి. సహాయం కోసం ఆ గిరిజన కాలనీ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# ఆత్మకూరుకు రాని బస్సులతో ప్రయాణీకుల అవస్థలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు-ముంబాయి రహదారి ఉంది.. బైపాస్‌రోడ్డు ఉంది.. డివిజన్, మున్సిపల్, నియోజకవర్గ కేంద్రంగా ఉంది.. అయినా అనేక ఆర్టీసీ బస్సులు పట్టణంలోకి రావు. రెండు దశాబ్దాలకు పైగా పోరాటాలు చేసిన ప్రయాణీకులు, సమావేశాలు నిర్వహించిన నాయకులు, ప్రజాప్రతినిధులు అలసిపోయారు. కానీ ప్రయాణీకుల సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. అగచాట్లు తప్పడం లేదు. అదనపు భారం అనివార్యంగా ఉంది. ఇదంతా నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణ పరిస్థితి. నెల్లూరు-ముంబాయి రహదారికి 3కిలోమీటర్ల దూరంలో ఆత్మకూరు పట్టణం ఉంది. అదే ఈపట్టణానికి రవాణాపరంగా శాపంగా ఉందని సర్వత్రా భావిస్తున్నారు. గతంలో అన్నీ ఆర్టీసీ బస్సులు జాతీయరహదారిపై నెల్లూరుపాళెం కూడలి నుండి ఆత్మకూరు పట్టణంలోకి వచ్చి వెళుతుండేవి. వచ్చి వెళ్ళడానికి ఓ 10నిముషాల సమయం పడుతుంది. కానీ కొంతకాలం క్రితం ఇతర జిల్లాలకు చెందిన బస్సులను బైపాస్‌రైడర్లు అంటూ ఆత్మకూరు పట్టణంలోకి రాకుండా నెల్లూరుపాళెం నుండే రాకపోకలు సాగించసాగారు. క్రమీణా ఈజిల్లాలోని ఉదయగిరి, వాకాడు, నెల్లూరు డిపోలకు చెందిన బస్సులు కూడా పట్టణంలోకి రాకుండా నేరుగా నెల్లూరుపాళెం మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలకు చెందిన కర్నూలు, కడప, అనంతపురం, బనగానపల్లి, పుట్టపర్తి, కళ్యాణదుర్గం తదితర డిపోల బస్సులు, ఉదయగిరి, నెల్లూరు, వాకాడు డిపోలకు చెందిన బస్సులన్నీ ఆత్మకూరు పట్టణంలోకి రాకుండా వెళుతుండడంతో ప్రయాణీకులు ఆయా ప్రాంతాలకు వెళ్ళాలంటే నెల్లూరుపాళెంకు చేరుకొని బస్సెక్కాల్సి ఉంది. ఆయా ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణీకులు నెల్లూరుపాళెం వద్ద దిగాల్సి ఉంది. నెల్లూరుపాళెం నుండి 20రూపాయల అదనపుభారం వెచ్చించి ప్రయాసతో ఆటోల్లో ప్రయాణించాల్సి ఉంది. ఇదిలా ఉండగా ఇతర జిల్లాలకు చెందిన బస్సులు రాత్రివేళల్లో, అర్ధరాత్రి, తెల్లవారుఝామున నెల్లూరుపాళెంకు వస్తుంటాయి. ఆసమయంలో దిగే ప్రయాణీకులు తీవ్రంగా ఇబ్బందిపడుతుంటారు. ఎవరైనా దూర ప్రాంతాలనుండి ఆయా బస్సుల్లో వచ్చేవారు ఆసమయంలో ఆటోలు లేక కూడా ఇబ్బందిపడుతుంటారు. అప్పుడప్పుడూ కొందరు విద్యార్థినిలు, ఉద్యోగినిలు ఒంటరిగా వచ్చి అక్కడ దిగుతుంటారు. ఆసమయంలో వారి పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉంటుంది. ఓవైపు ఆటోలకు అదనపు వ్యయం చేయడం, రాత్రివేళ ఆందోళనకు గురవుతుండడం, కనీసం జిల్లాలోని ఉదయగిరి మార్గానికి వెళ్ళాలన్నా ఆటోలో నెల్లూరుపాళెంకు వెళ్ళాల్సి రావడం ఎంతో వ్యయప్రయాసలతో కూడుకుంటోంది. ఈపరిస్థితిని గమనించిన ఆత్మకూరుకు చెందిన ప్రముఖ నాయకుడు అల్లారెడ్డి కృష్ణారెడ్డి రెండుదశాబ్దాలక్రితమే ఆర్టీసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళడంతోపాటు సంవత్సరాల తరబడి పోరాటం చేశారు. 2009లో ఆత్మకూరు ఎమ్మెల్యేగా ఎన్నికై రాష్ట్ర ఆర్థికశాఖామంత్రిగా వ్యవహరించిన ఆనం రామనారాయణరెడ్డి ఈపరిస్థితిని గమనించి అప్పట్లో ఆర్టీసీ రీజనల్, జోనల్, డివిజన్, డిపో స్థాయి అధికారులతో ఓ ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రయాణీకులను రప్పించి ఇతర జిల్లాల, ఇతర డిపోల బస్సులు ఆత్మకూరు పట్టణంలోకి రానందున ఎంతగా ఇబ్బందిపడుతున్నారో వివరించారు. సమస్య తీవ్రంగా ఉందని, సత్వరమే చర్యలు తీసుకోవాలని రామనారాయణరెడ్డి ఆదేశించారు. అన్నింటికి సరేసరే అంటూ ఇతర డిపోల అధికారులతో మాట్లాడుతామని, అన్నీ బస్సులు ఆత్మకూరు పట్టణంలోకి వచ్చివెళ్ళేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారేకానీ అలాంటి చర్యలు లేనేలేవు. కాగా నెల్లూర్పుముంబాయి జాతీయరహదారిపై అభయాంజనేయస్వామి విగ్రహం వద్దనుండి ఆత్మకూరు పట్టణానికి ఓ బైపాస్‌రోడ్డు ఉంది. నెల్లూరు వైపునుండి వచ్చే బస్సులు బైపాస్‌రోడ్డుమీదుగా ఆత్మకూరులోకి వచ్చి ఇక్కడనుండి నెల్లూరుపాళెంకు వెళ్ళే అవకాశం ఉంది. కడపవైపు నుండి వచ్చే వాహనాలు కూడా నెల్లూరుపాళెం నుండి ఆత్మకూరుకు వచ్చి అక్కడనుండి బైపాస్ రోడ్డుమీదుగా జాతీయరహదారిపైకి వెళ్ళవచ్చు. కానీ ఇంతగా ప్రయాణీకులు ఇబ్బందిపడుతున్నా, గతంలో ఆత్మకూరుకు చెందిన పలువురు ప్రజాసంఘాల ప్రతినిధులు ఇక్కడకు విచ్చేసిన రవాణాశాఖామంత్రి పినిపే విశ్వరూప్‌కు ఈవిషయమై వినతిపత్రం సమర్పించినా ఎవరూ స్పందించడం లేదు. గత ఏడాది ఇక్కడకు వచ్చిన రవాణాశాఖామంత్రికి కూడా వినపత్రం ఇచ్చినా ఫలితం లేకపోయింది. ప్రయాణీకులు తీవ్రంగా వ్యవప్రయాసలతో అగచాట్లు పడుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడంలేదు అని సర్వత్రా ప్రశ్నిస్తున్నారు. దూరం తగ్గుతుందన్న కారణంగా బస్సులన్నింటిని బైపాస్‌లుగా నడిపితే ప్రభుత్వరంగ సంస్థకు భావ్యమేనా అని కూడా ప్రశ్నిస్తున్నారు. ఆత్మకూరు పట్టణంలోకి వచ్చి బైపాస్‌మార్గంలో వెళితే కేవలం 10నిముషాల సమయం పడుతుంది. అసలు ఉదయగిరి మార్గానికి వెళ్ళాలంటే సాధారణ ప్రజలతోపాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు కూడా తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. ప్రజల అవసరాన్నిబట్టి, అనుకూలతను బట్టి బస్సులను నడపాల్సిన బాధ్యత ప్రభుత్వరంగ సంస్థ ఆర్టీసీకి లేదా, అదీగాక సంస్థ నేడు ప్రభుత్వసంస్థగా ఉన్నందున మరింత బాధ్యతకాదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. కొన్ని బస్సులనైనా నడపాలని కోరుతున్నారు. చెన్నై తదితర ప్రాంతాలనుండి వచ్చే విద్యార్థినిలు, ఉద్యోగినిలు తీవ్ర ఆందోళనకరంగా ప్రయాణాలు చేస్తున్నారు. మరి ఎవరైనా స్పందిస్తారేమో, చర్యలకు పూనుకుంటారేమో చూడాల్సి ఉంది.

## దశాబ్దాలతరబడి పట్టించుకోని అధికారులు

## కాసా గార్డెన్ బాలికల హాస్టల్ తనిఖీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం కాసా గార్డెన్‌లో బాలికలు హాస్టల్‌ను మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ పరిశీలించారు. బాలికలకు వసతి ఏర్పాట్లు భోజన సౌకర్యాలు భోజన నాణ్యతపై పలువురు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

## విద్యుత్ లైన్లకు మరమ్మతులు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** ఫెంగల్ తుఫాను కారణంగా తొట్టంబేడు మండల పరిధిలో దెబ్బతిన్న విద్యుత్ లైన్లకు ఆదివారం ఆ శాఖ సిబ్బంది మరమ్మతులు చేశారు. తొట్టంబేడు మండల పరిధిలో 12 విద్యుత్ స్తంభాలు తుఫానుకు నేల కొరిగాయి. సంస్థకు రూ.2లక్షలు వరకు నష్టం వాటిల్లింది. పాత విద్యుత్ స్తంభాలు స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు. వర్షం సైతం లెక్క చేయకుండా విద్యుత్‌లైన్లు మరమ్మతు చేసిన సిబ్బందిని ఏఈ బాలాజీ అభినందించారు.

## ప్రమాదకర వాగులు దాటవద్దు : ఎస్ఐ

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** ప్రమాదకర వాగులు దాట వద్దని తొట్టంబేడు ఎస్ఐ ఈశ్వరయ్య సూచించారు. తొట్టంబేడు మండలం చిట్టత్తూరు వద్ద ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగును ఆదివారం ఆయన పరిశీలించారు. ఎస్ఐ ఈశ్వరయ్య మాట్లాడుతూ బంగాళా ఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాను కారణంగా తొట్టంబేడు మండలంలో భారీవర్షాలు కురుస్తున్నాయన్నారు. చిట్టత్తూరు, కారాకొల్లుతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వాగులు, వంకలు జోరుగా ప్రవహిస్తున్నాయన్నారు. ఈ వాగులు దాటితే నీటి ప్రవాహ వేగానికి కొట్టుకు పోయే ప్రమాదముందని ఆయన అభిప్రాయపడ్డారు. తుఫానుకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అధికారులు అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సహాయం అందిస్తారన్నారు.




## వరద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని వట్రపాలెం గ్రామంలో నివాసాలు ఉంటున్న ఇళ్ళల్లోకి నీరు చేరి పోవడంతో వారిని పరామర్శించేందుకు సూళ్లూరుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే డా. ఎన్.విజయ్ శ్రీ, ఆదివారం వేటపాలెం ప్రజలను పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మీరు ఎవరు అధైర్యపడవద్దని మీకు అండగా నేను, ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉన్నారన్నారు. మీకు ఏలాంటి విపత్తులు సంభవించిన మండల కేంద్రములో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నెంబర్‌కు కాల్ చేస్తే అధికారులు మిమ్ములను కాపాడేందుకు బాధ్యత తీసుకొని మిమ్ములను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట తహసిల్దార్ నరసింహారావు, ఎసై బ్రహ్మనాయుడు, సూళ్లూరుపేట పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, ఎ.జి.కిషోర్, వెంకట్ పాల్గొన్నారు.




## అయ్యప్ప స్వామి జ్యోతి పూజోత్సవం 7వ తేదీకి మార్పు

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏట తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలో నిర్వహించే అయ్యప్పస్వామి అఖండజ్యోతి పూజోత్సవం వాయిదా వేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఈనెల మూడవ తేదీ నాలుగవ తేదీలో నిర్వహించాల్సిన అయ్యప్పస్వామి అఖండ జ్యోతి పూజోత్సవాన్ని బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినందున తుఫాన్ ప్రభావంతో ఈనెల 7, 8వ తేదీలలో అయ్యప్ప స్వామి అఖండ జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అయ్యప్పస్వామి సేవ సంఘం కమిటీ సభ్యులు తెలియజేశారు.

## ఉచిత నేత్ర చికిత్స శిబిరం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న రిక్రియేషన్ క్లబ్ ఆవరణంలో ఆదివారం చెన్నై శంకర్ నేత్రాలయ వారి సహకారంతో ఉచిత నేత్ర చికిత్స శిబిరం నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు పురుషులు 25మందికి కంటి పరీక్షలు నిర్వహించగా ఇందులో కంటి ఆపరేషన్లకు 15 మందిని ఎంపిక చేసినట్లు డాక్టర్ తెలిపారు. వీరిని సోమవారం సాయంకాలం ప్రత్యేక బస్సులో చెన్నై శంకర్ నేత్రాలయం తీసుకువెళ్లి ఆపరేషన్ చేయించి తిరిగి వారి స్వస్థలాలకు పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలోప్రెసిడెంట్ ప్రభ, సెక్రటరీ రామచంద్ర రెడ్డి, క్లబ్ నెంబర్లు, గోపాల్ పాల్గొన్నారు.



## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రౌడి షిటర్లకు ఆదివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. అసాంఘిక కార్యకలాపాలకు తావులేదని ఎట్టి పరిస్థితిలో కూడా ఉపేక్షించేది లేదని ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి చట్ట విరుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలను అరికట్టాలంటే ప్రజల నుండి సహకారం ఎంతైనా అవసరమని, ఏదైనా సమాచారం ఉంటే పోలీస్ వారికి లేదా డైల్ 112/80999 99977లకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అన్నదాతలకు కల్పతరువు అరణియార్

**ప్రతి ఏటా జలాశయం పూర్తిగా నిండడం ఆనందదాయకం**

**గత ఆరేళ్లుగా గేట్లు పైకెత్తే భాగ్యం నాకు కలగడం పూర్వజన్మ సుకృతం**

**ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భావోద్వేగం**

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పిచ్చాటూరు అరణియార్ మధ్య తరహా ప్రాజెక్టు ఈ ప్రాంత ఆయకట్టు రైతులకు కల్పతరువని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కొనియాడారు. అరణియార్ నీటి మట్టం 27 అడుగులు దాటిన నేపథ్యంలో ప్రాజెక్టు గేట్లను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా పైకెత్తి అధిక వరద నీటిని దిగువకు వదిలారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే గా ఉన్న గత ఆరేళ్ళు ప్రతి ఏటా ఈ ప్రాజెక్టు పూర్తిగా నిండడం.. తన చేతుల మీదుగా గేట్లను పైకెత్తి వరద నీటిని దిగువకు వదలడం తన పూర్వజన్మ సుకృతమని భావోద్వేగానికి గురయ్యారు. ఈ జలాశయం ప్రతి ఏటా పూర్తి స్థాయి లో నిండడం వల్ల దిగువన ఉన్న పిచ్చాటూరు, నాగలాపురంమండలాల రైతులు, ఈ మండలాలతో పాటు నింద్ర, కెవిబిపురం మండలాల మాత్స్య కార్మికులు సుభిక్షంగా ఉన్నారన్నారు. ఈ ప్రాంత అన్నదాతలు ఏడాదిలో మూడు పంటలు నీటి కొరత లేకుండా సంతోషంగా పండించుకుంటూ ఆనందంగా ఉన్నారన్నారు. భవిష్యత్తులో కూడా ప్రతి ఏటా ఇలాగే అరణియార్ జలాశయం నిండి.. పొంగి.. పొర్లుతూ ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయకట్ట రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తిరుమలలో జలాశయాలకు జలకళ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఐదు ప్రధాన జలాశయాలు జలకళ సంతరించుకున్నాయి.



తిరుమలలో పాపవినాశనం, ఆకాశగంగ, గోగర్భం, కుమారధార, పసుపుధార జలాశయాలు ప్రధాన నీటి వనరులుగా ఉన్నాయి. వరద నీటి ప్రవాహంతో ఐదు జలాశయాల్లోకి నీరు చేరు కుంటోంది. గోగర్భం డ్యామ్ పూర్తిగా నిండిపోవడంతో గేట్లను తెరిచి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుత నీటి నిల్వలు తిరుమలకు 200 రోజుల తాగునీటి అవసరాలకు సరిపోతాయి. మధ్యాహ్నం 2 గంటల సమయానికి జలాశయాల నీటిమట్టం వివరాలు ఇలా ఉన్నాయి.

**పాపవినాశనం డ్యాం:-** 694.25 మీ.697.14 మీ, నిల్వ సామర్థ్యం 5240లక్షల గ్యాలన్లు, ప్రస్తుత నిల్వ 4345లక్షల గ్యాలన్లు.

**గోగర్భం డ్యాం:-** 2894 అడుగులు 2894 అడుగులు. నిల్వ సామర్థ్యం 2833 లక్షల గ్యాలన్లు, ప్రస్తుతనిల్వ 2833లక్షల గ్యాలన్లు.

**ఆకాశగంగ డ్యాం:-** 857.85 మీ 865మీ. నిల్వసామర్థ్యం 685 లక్షల గ్యాలన్లు, ప్రస్తుత నిల్వ 306.50లక్షల గ్యాలన్లు.

**కుమారధార డ్యాం:-** 891.00 మీ. 898.24మీ. నిల్వ సామర్థ్యం 4258.98లక్షల గ్యాలన్లు, ప్రస్తుత నిల్వ 2372.76 లక్షల గ్యాలన్లు.

**పసుపుధార డ్యాం:-** 896.40 మీ. 898.24మీ. నిల్వ సామర్థ్యం 1287.51 లక్షల గ్యాలన్లు, ప్రస్తుత నిల్వ 950.39లక్షల గ్యాలన్లు.

## అద్దె భవనంలో అంగన్వాడి కేంద్రం... అవస్థల్లో పిల్లలు

**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని జవునిపల్లి, నెర్నపల్లి పంచాయతీలో దేయాలపల్లి, కోట నక్కనపల్లి గ్రామంలో దశాబ్దాల కాలంగా అంగన్వాడీ కేంద్రాన్ని ఏళ్లు గడుస్తున్న అద్దె భవనం లోనే నిర్వహించడం జరుగుతున్నది. గాలి వెలుతురు లేని ఇరుకు గదిలో పసి పిల్లలు అవస్థలుపడుతున్నారు.కనీస వసతులు లేని గదిలో నిర్వహించడం వలన అంగన్వాడీ పిల్లల మానసిక వికాసంపై ప్రభావం చూపే పరిస్థితులున్నాయని పిల్లల తల్లి తండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ పాఠశాల సమీపంలోని అద్దెభవనంలో అంగన్వాడీ కేంద్రం నడపడాన్ని పాలకులు,అధికారులు గమనిస్తున్నా కొత్త భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోక పోవడం శోచనీయమని సామాజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి అంగన్వాడీ కేంద్రానికి నూతన భవనం నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.







## ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతానికి ఐఎంఎ కృషి

**ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు నందకిషోర్ వెల్లడి**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:**



రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి "ఇండియన్ మెడికల్ అసోసియేషన్" కృషి చేస్తుందని అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షుడు డాక్టర్ గార్లపాటి నందకిషోర్ అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐఎంఏ శాఖకు 22 వేల మందికి పైగా సభ్యులు ఉన్నారని, 26 జిల్లాలలో 99 శాఖలు ఉన్నాయన్నారు. ప్రతి జిల్లాలో ఐఎంఏ కనీసం నాలుగు గ్రామాలను దత్తత తీసుకొని, అక్కడ ప్రజల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఏ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న అక్కడ ప్రజల ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుందని,ఆరోగ్య పరిరక్షణలో మాసభ్యులు ప్రభుత్వానికి చేయూతనిస్తారన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు ఎక్కువగా రక్తహీనతతో బాధపడుతున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇప్పుడు క్యాన్సర్, రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాల వ్యాధులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వాటి నిరోధముకు ప్రజా చైతన్య కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించామన్నారు. అలాగే మన దేశంలో యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఎ.ఎం.ఆర్) ప్రమాదం పొంచి ఉందని, దీనివల్ల రాబోయే రోజుల్లో అంటు వ్యాధుల నుండి ప్రజల్ని రక్షించటం కష్టమవుతుందన్నారు. విచక్షణా రహితంగా యాంటీబయాటిక్స్ వాడటమే అందుకు కారణమన్నారు. మోతాదు ప్రకారం మందులు వాడకపోతే యాంటీ మైక్రోబియల్ రెసిడెన్స్‌కు దారి తీస్తుందన్నారు. ఇప్పటికే ఈ రెసిస్టెన్స్ కారణంగా క్షయ వ్యాధిని నిర్మూలించలేక పోతున్నామన్నారు. అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పూర్వ జాతీయఉపాధ్యక్షుడు డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు మాట్లాడుతూ వైద్యులకు సింగిల్ విండో విధానం ఉండాలని వేస్టే మేనేజ్మెంట్ ద్వారా హాస్పిటల్‌లో ఉన్న బెడ్స్‌కి అన్నింటికీ కాకుండా సరాసరిన, అలాగే బరువును బట్టి గానీ ఛార్జ్ చేయాలని,15 మీటర్లు కన్నా తక్కువ ఉన్న ఆసుపత్రులకు ఫైర్ ఎన్ఓసి లేకుండా రెన్యూవల్ చేయాలని కోరారు. ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ జనార్దన్, నూతన అధ్యక్షుడు డాక్టర్ ఎఆర్.రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ టి.సేవ కుమార్, నూతన కార్యదర్శి డాక్టర్ ఎం.శ్యామ్ బాబు, కోశాధికారి డాక్టర్ రెడ్డప్ప పాల్గొన్నారు.

# పండగ వాతావరణంలో మెగా పేరెంట్, టీచర్ మీటింగ్

**▸▸ తల్లిదండ్రులందరూ తప్పక పాల్గొనాలి**

**▸▸ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ బాలాజీ రావు**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో 2061 పాఠశాలల్లో మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ బాలాజీ రావు ఒక ప్రకటనలో చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 7వ తేదీన అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసిందని, ఆ మేరకు పాఠశాలల్లో ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాలల మధ్య ఒక బలమైన అనుబంధాన్ని ఏర్పరచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా డీఈవో చెప్పారు. తల్లిదండ్రులందరూ ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొని తమ చిన్నారుల బోధనా సామర్థ్యాలు, పాఠశాలలో వారి నడవడిక, విద్యార్థుల ఉన్నతికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకొని విద్యార్థులను ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించేందుకు ఉపాధ్యాయులకు సహకరించాలని డిఇఓ పిలుపునిచ్చారు. అలాగే పాఠశాలల అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలను కూడా తల్లిదండ్రులతో చర్చించనున్నట్లు చెప్పారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన సౌకర్యాలు, పాఠశాల కార్యకలాపాలను తల్లిదండ్రులకు ఈ కార్యక్రమంలో పూర్తిగా వివరిస్తామని, వారి సూచనలు, సలహాలను కూడా తీసుకొని అమలు చేసేందుకు కృషి చేస్తామని డీఈవో చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని జిల్లా, మండలస్థాయి అధికారులు, ఉపాధ్యాయులు అందరూ విజయవంతం చేసేందుకు తమ వంతు కృషి చేయాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా డీఈఓ పిలుపునిచ్చారు.

# విజయవంతంగా ఎన్ఎంఎంఎస్ మోడల్ గ్రాండ్ టెస్ట్



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు, స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ మోడల్ పరీక్ష 180 మార్కులకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వింజమూరులో నిర్వహించారు. ఈ పరీక్షకు ఉదయగిరి నియోజకవర్గస్థాయిలో సుమారు 200 మంది పైగా విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు. ఈ పరీక్షకు కావాల్సిన పేపర్లు పంపిణీ చేసిన స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరోత్తమ రెడ్డి, జిల్లా సమన్వయకర్త శివశంకర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. డిసెంబర్ 8న జరిగే మెయిన్ ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు, ఈ మాక్ టెస్ట్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని పాఠశాల హెచ్ఎంసిహెచ్ మాలకొండయ్య, అబ్దుల్ సలాం, మహేంద్ర తెలియజేశారు. హెచ్ఎం ఇన్విజిలేటర్లుగా పనిచేసిన జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు ఉన్నత పాఠశాలకు చెందిన హిమబిందు, సింధుజ, వెంగశరణ్య వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు.

# హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదు

**డీఎం అండ్ హెచ్ఓ వెల్లడి**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి సంవత్సరం డిసెంబర్ 1వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినం జరుపుకోవడం అందరికి విదితమే. అలాగే ఈ సంవత్సరం కూడా టేక్ ది రైట్స్ పాత్ అనే నినాదంతో సరైన మార్గంలో హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల హక్కులని కాపాడడం వివక్ష లేకుండా చూడడం అనే ప్రధాన ఉద్దేశ్యంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జిల్లా లెప్రసి, ఎయిడ్స్ అండ్ టీబీ ఆఫీసర్ డాక్టర్ ఎస్.కె ఖాదర్ వలీ ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం వివిధ కార్యక్రమాలు రూపొందించారు. ఆదివారం నగరంలోని గాంధీ బొమ్మ వద్దనుండి సుమారు 800 మందితో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య భారీ ర్యాలీ ప్రారంభించబడి టౌన్ హాల్ వరకు సాగింది తరవాత టౌన్ హాల్ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య మాట్లాడుతూ.. హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల ప్రజల్లో కొంత అవగహన ఉన్నదని, మరిన్ని కార్యక్రమాలు రూపొందించడం ద్వారా హెచ్ఐవి రూపు మాపవచ్చని, హెచ్ఐవి ఉన్నవారి పట్ల వివక్ష చూపరాదని వారి హక్కులని కాపాడాలని తెలియజేశారు. జిల్లా లెప్రసి, ఎయిడ్స్ అండ్ టీబీ ఆఫీసర్ ఎస్.కె ఖాదర్ వలీ మాట్లాడుతూ జిల్లాలో హెచ్ఐవి తీవ్రత బాగా తగ్గిందని జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, అర్బన్ సెంటర్స్‌లో అన్ని ఐసీటీసీలలో ఉచితంగా పరీక్షలు చేస్తారని సమాచారాన్ని చాలా గోప్యంగా ఉంచుతారని, హెచ్ఐవి ఉన్న వారికి ఉచితంగా మందులు ఇస్తారని, వారి హక్కులని కోడా కాపాడుతామని, రాబోయే రోజుల్లో కొత్తగా ఎవరు హెచ్ఐవి బారిన పడకుండా మరిన్ని అవగహన కార్యక్రమాలు రూపొందిస్తున్నామని తెలియజేశారు. తర్వాత సభలోని వ్యక్తులు మాట్లాడుతూ.. హెచ్ఐవి కి సంభందించిన అనేక విషయాలు తెలియజేశారు. తరువాత జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వారికీ జ్ఞాపికలు, కాంపిటిషన్స్‌లో గెలుపొందిన వారికీ బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో వాయక్, హెచ్ఓడి గైనకాలజీ గీతాలక్ష్మి జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం సిబ్బంది, ఎన్ఎన్ పిప్లస్ ఆర్ఎంపి పీఎంపీ అసోసియేషన్స్ స్వచ్ఛంద సంస్థలు ఎన్సిసి, ఎన్ఎస్ ఎస్ విభాగాలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అదృశ్యమైన బాలిక ఆచూకీ లభ్యం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చి పట్టణంలోని బధిరుల పాఠశాలలో 6తరగతి చదువుతున్న బోగోలు మండలానికి చెందిన కారుణ్య (13) హాస్టల్ నుంచి పరారైన విషయం తెలిసిందే. దీంతో అమ్మాయి ఆచూకీ బాపట్ల జిల్లాలో దొరికినట్లు ఎస్ఐ సంతోష్ రెడ్డి తెలిపారు. బోగోలు మండలంలో పనులు లేకపోవడంతో బాపట్ల జిల్లా కొరిసిపాడు గ్రామంలో ఆ కుటుంబం అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారని దీంతో అమ్మాయి అక్కడికి వెళ్లిందని బంధువులు సమాచారం ఇచ్చారని అమ్మాయి బాబాయ్ జాలయ్య పోలీసులకు తెలియజేశారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమం




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్-4 విద్యార్థులు యూనివర్సిటీ నుంచి బయలుదేరి నెల్లూరులోని వీఆర్సీ సెంటర్లో అవగాహన ర్యాలీని చేపట్టి, అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టౌన్ హాల్లో నిర్వహించిన పబ్లిక్ మీటింగ్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధితో బాధపడుతున్నటువంటి రోగులకు జిల్లా యంత్రాంగం అందిస్తున్నటువంటి సేవలు, ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిని నివారించడానికి చేపడుతున్నటువంటి చర్యల వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య విజయభాస్కర్ రావు సామాజిక చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపేటువంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి.వెంకట సుబ్బారెడ్డి పర్యవేక్షించారు.

**ఆదరణ కేంద్రం డైరెక్టర్**

## సింహాద్రి రావుకి ఉత్తమసేవా అవార్డు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా నెల్లూరు టౌన్ హాలులో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆదరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావుకు 3 దశాబ్దాల కాలంగా ఎయిడ్స్ వ్యాధి బారిన పడిన వారికి అందించిన సేవలు గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ సేవా పురస్కారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సింహాద్రి రావు మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాల కాలంగా వరుసగా ప్రతి సంవత్సరం డిసెంబరు 1 ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా తన సేవలు గుర్తించి అవార్డులు అందజేయడం నా అదృష్టంగా బాధిస్తున్నానని అవార్డులు మరింత బాద్యత పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నోడల్ అధికారి డాక్టర్ ఖాదర్ వలి నెహ్రూ యువకేంద్రం కో ఆర్డినేటర్ మంహేద్ర రెడ్డి సెట్ నెల్ సి యు ఒ శ్రీనివాసలు తదితరులు పోల్గొన్నారు.

# పీహెచ్‌పీ అసోసియేషన్‌కి ప్రశంసా పత్రం

## అందుకున్న జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా టౌన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో హెచ్ఐవి/ఎయిడ్స్ పట్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కి ప్రశంసా పత్రం, మెమొంటో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య, డిఎల్‌ఓ డాక్టర్ షేక్ ఖాదర్ వల్లి చేతుల మీదుగా జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ అందుకున్నారు. ఈ సందర్భంగా శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ.. 1999వ సంవత్సరం నుంచి పీఎంపీ, ఆర్ఎంపీ, గ్రామీణ వైద్యులు గ్రామాలలో ప్రాథమిక వైద్యం చేస్తూ ప్రాణాంతక వ్యాధులు పట్ల అవగాహన కల్పిస్తూ ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తూ వ్యాధుల పట్ల ప్రజలను చైతన్యపరుస్తున్నామని, దానిని గుర్తించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ శాఖ ప్రతి సంవత్సరము ప్రశంసా పత్రం, మెమొంటోను ప్రధానం చేస్తున్నారని, డిఎల్‌ఓ డాక్టర్ ఖాదర్ వల్లి నెల్లూరు జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రతి యుపిహెచ్‌సీ, పీహెచ్‌సి, మండల



హెడ్ కోర్టర్స్ నందు హెచ్ఐవి/ఎయిడ్స్, లెప్రసీ, క్షయ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తున్నారని, ఆ కార్యక్రమాలలో మా సభ్యులను కూడా భాగస్వామ్యం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ అసోసియేషన్ అధ్యక్షులు కోలా రవీంద్రబాబు, పిహెచ్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, నాయకులు సిహెచ్ వీరయ్య, ఎన్.ప్రసాద్, యు.రామదాసు, నెల్లూరు సిటీలోని సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దలను గుర్తుంచుకోవడం భారతీయ నాగరికత



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పెద్దలను గుర్తించుకోవడం భారతీయ నాగరికత అని జిల్లా పీ.హెచ్.పీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ అన్నారు. ఆదివారం, బాలాజీ నగర్, డా. శివ బ్లైండ్ ఆశ్రమంలో ఫలహార పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కీ.శే.అనుముల లక్ష్మీనర సింహారావు, లలితా దేవి జ్ఞాపకార్థం అందులకు ఫలహారం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చాలామంది తమ పెద్దలను వృద్ధాశ్రమాలకు పంపడం విచారకరమని, అది భారతీయ నాగరికతకు మాయని మచ్చని ఆయన పేర్కొన్నారు. వసుదైక కుటుంబం నుండి ఒంటరి కుటుంబానికి మారడం బాధాకరమన్నారు. మనదేశంలో పశు, పక్షాదులను చివరకు పుట్టలు, గుట్టలు చెట్లను

**జిల్లా పిహెచ్‌పి అధ్యక్షులు, శాఖవరపు వేణుగోపాల్**

కూడా ఆదరించే సత్సంప్రదాయం ఉందన్నారు. పాశ్చాత్య నాగరికత పెరగడం వల్ల కుటుంబ సభ్యులను ఆదరించలేని దీనస్థితికి మనం వచ్చామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులను ఆదరించాలని అందుకోసం ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు తోపాటు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వారు మృతి చెందిన తర్వాత కూడా వారి పేరు మీద అనాధాశ్రమాలకు స్వచ్ఛంద సంస్థలకు సహకరిస్తే వారి ఆత్మ శాంతిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.జయప్రకాష్, డీటీ హరికృష్ణ, సంస్థ నిర్వాహకుడు నారాయణరెడ్డి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా శాఖవరపు వేణుగోపాల్ ఆశ్రమ నిర్వాహకుడు నారాయణరెడ్డిని సత్కరించారు.

### గృహనిర్మాణాల ప్రక్రియ

# హౌసింగ్‌శాఖకే అప్పగిస్తే సౌకర్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం పేదలకు మంజూరు చేసే పక్కాగృహాల నిర్మాణాలకు సంబంధించి అన్ని బాధ్యతలు హౌసింగ్‌శాఖకే అప్పగిస్తే సౌకర్యవంతంగా ఉంటుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. పక్కాగృహాల కోసం అర్హులు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే సచివాలయాల్లో కొన్ని చోట్ల ఇంజనీరింగ్‌అసిస్టెంట్లు లేకపోవడం, ఉన్నా గ్రామాల్లో ఆన్‌లైన్ సర్వర్లు సక్రమంగా పనిచేయనందున అర్హులైనవారు సచివాలయం చుట్టూ, హౌసింగ్‌కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందని చెబుతున్నారు. నిర్మాణాలు జరిగినా బిల్లుల విషయంలో కూడా ఇదేమాదిరిగా జాప్యం జరిగే పరిస్థితి ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. మండల కేంద్రాల్లో ఉండే హౌసింగ్ ఏయికార్యాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేయించుకునేలా, అనంతరం నిర్మాణం పరిశీలించే, పర్యవేక్షించే హౌసింగ్ అధికారులే బిల్లులు పెట్టేలా ప్రభుత్వం నిర్ణయిస్తే సౌకర్యంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సచివాలయాలు, హౌసింగ్ కార్యాలయం అంటూ వ్యయప్రయాసలుపడే పరిస్థితి ఉంటుందని, అలాకాకుండా పాత విధానంలోనే గృహనిర్మాణాలకు సంబంధించిన పూర్తి బాధ్యత హౌసింగ్ అధికారులకే అప్పగించేలా ప్రభుత్వం పునరాలోచించాలని పలువురు కోరుతున్నారు.

## పేకాటరాయుళ్లు అరెస్ట్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లి ఎస్టీకాలనీ సమాపంలో ఆదివారం సిఐ జి.గంగాధర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి పేకాటరాయుళ్ళను అదుపులోకి తీసుకున్నారు. తగు సమాచారంతో సిఐ ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించి 7మంది పేకాటరాయుళ్ళను అదుపులోకి తీసుకొని వారివద్ద నుండి 26,750రూపాయల నగదును, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకు న్నారు. వారిపై కేసునమోదు చేయనున్నామని సిఐ తెలిపారు. పేకాట, ఇతర జూదం నిర్వహిస్తే తాము నిఘావేసి తరచూ ఆకస్మికదాడులు నిర్వ హించి కఠినచర్యలు తీసుకుంటామని సిఐ పేర్కొన్నారు. జూదం సమా చారం తెలిస్తే తమ దృష్టికి తేవాలని కూడా గంగాధర్ పేర్కొన్నారు. ఎస్‌ఐలు పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా అందరూ టీడీపీ సభ్యత్వం స్వీకరించండి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందరూ గమనించి స్వచ్ఛందంగా టీడీపీ సభ్యత్వం స్వీకరించాలని తెలుగుదేశం యువనాయకుడు, 4వ వార్డు ఇన్‌ఛార్జ్ దాసరి మధుసూధనరావు కోరారు. ఆయన గత 10రోజులుగా తమ వార్డుపరిధిలో ముమ్మరంగా సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉత్తర్వులు, రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో సభ్యత్వ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టిన స్వల్పకాలంలోనే పెన్షన్లపెంపు, మెగా డీఎస్సీ విడుదల, ఉచిత గ్యాస్ పథకం ప్రారంభం, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా సబ్సిడి రుణాల ప్రకటన, ప్రాజెక్టుల నిర్మాణాలు ప్రారంభం, రోడ్ల మరమ్మత్తులు, సిమెంటురోడ్ల మంజూరు తదితర అనేకానేక కార్యక్రమాలు అమలుచేస్తున్నారని, ప్రజలు అన్నింటిని గమనించాలని, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు సర్వతోముఖాభివృద్ధికి అనేక ప్రణాళికలు రూపొందించి అమలుచేస్తున్నారని, ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారని అన్నిటినీ గుర్తించాలని ఆయన కోరారు. అన్నివర్గాల వారు విరివిగా తెలుగుదేశం సభ్యత్వం స్వీకరించాలని, తద్వారా 5లక్షల రూపాయల భీమా ఉచితంగా పొందాలని మధుసూధనరావు కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌ఏ మునగల వెంకటరమణ, వార్డునాయకుడు దాసరి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో జడివాన, చలిగాలి



## జనజీవనం అస్తవ్యస్తం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, మండలంలో, డివిజన్‌లోని అన్ని మండలాల్లో శుక్రవారం తెల్ల వారుఝామున ఆరంభమైన వర్షం శని, ఆదివారాల్లో కూడా ఎడతెరిపిలేకుండా కురుస్తోంది, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఓమోస్తరు వర్షం ఏమాత్రం ఎడతెరిపిలేకుండా కురుస్తుండగా ఆకాశం తీవ్రంగా మేఘావృతమై భారీవర్షం కురిసేలా తలపిస్తోంది, ఈ వర్షానికి జనాలు హర్షం వ్యక్తం చేస్తుండగా రైతుల్లో అధిక శాతం మంది సంతోషిస్తుండగా ఖరీఫ్‌సీజన్‌లో వరిసాగు చేసి కోత దశలో ఉన్న రైతులు, ఇటీవలనే నార్లుపోసిన రైతులు కొంత నష్టపోయేలా ఉన్నామని బాధపడుతున్నారు. పొగాకు రైతులు మాత్రం ఎంతో సంతోషంగా ఉన్నారు. కాగా ఈ వర్షం వలన ఎక్కడబడితే అక్కడ నీరు నిల్వచేరడం, రోడ్లు జలమయమవడంతో పాటు లోతట్టు ప్రాంతాలు బురదమయం కావడంతో జనజీవనానికి అసౌకర్యంగా ఉంది. డివిజన్‌లో ఆదివారం వర్షపాతం పరిశీలిస్తే సీతారామపురం మండలంలో 2.0మి.మీ, మర్రిపాడు మండలంలో 6.2, చేజర్ల మండలంలో 30.6, ఆత్మకూరు మండలంలో 31.6, ఉదయగిరి మండలంలో 2.8, ఏఎస్‌పేట మండలంలో 21.6, అనంతసాగరం మండలంలో 11.4, సంగం మండలంలో 51.4, కలువాయి మండలంలో 41.8 మి.మీలవంతున వర్షపాతం నమోదైంది. కాగా ఈ వర్షాలు ఆరంభంకాగానే స్థానిక ఆర్డీవో బి.పావని డివిజన్‌లోని అందరు తహశీల్దార్లు, అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాలు, నదీతీరప్రాంత గ్రామాలను కూడా పరిశీలించి అక్కడి ప్రజలను కూడా అప్రమత్తం చేశారు.

## వర్షానికి కారుతున్న గృహాలను పరిశీలించిన జనసేన నేతలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం గ్రామపంచాయతీ, సుద్దగుంట ఏఏడబ్ల్యులో భారీ వర్షం వల్ల కారుతున్న ఇళ్లను జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు ఎస్సీ కార్పొరేషన్ సభ్యులు యుగంధర్ సందర్శించి వారి జీవన స్థితిగతులను తెలుసుకొని కూటమి ప్రభుత్వం తప్పక న్యాయం చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో దాదాపు 50 సంవత్సరాలు క్రితం ఇండ్లు నిర్మించారని, ఈ ఇండ్లు పూర్తిగా దెబ్బతిందని, వర్షం పడితే వర్షపు నీరండి ఇంట్లో ఉందని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి పాడైపోయిన గృహాలకు కొత్త ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు విజయ్, కార్వేటినగరం టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, మండల ప్రెసిడెంట్ శోభన్ బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్, టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు సూర్య నరసింహులు, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చంద్రమౌళి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ చెల్లింపులు సులభతరం - ఏడీ రమేష్

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ బిల్లింపులకు సంబంధించి సులబతరం చేసేందుకు సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ లిమిటెడ్ వినియోగాలు కిందించే బిల్లులో ఆన్ లైన్ పేమెంట్ సులబతరం చేసేందుకు బిల్ క్యుఆర్ కోడ్ పద్ధతి విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చిందని రేణిగుంట డిప్యూటీ ఇంజనీర్ రమేష్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. విద్యుత్ వినియోగదారులు బిల్లు చివరన వచ్చే క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసుకొని పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, వంటి ఆన్లైన్ యాప్‌ల ద్వారా చెల్లించుకోవచ్చని తెలియజేశారు.

## ఎడతెరిపి లేని వర్షం.. రామచంద్రపురంలో స్తంభించిన జనజీవనం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఫెంగాల్ తుఫాన్ లో భాగంగా శనివారం ఉదయం నుంచి మండలంలో ఎడతెరిపి లేకుండా విస్తారంగా వర్షాలు కురవడంతో జనజీవనం స్తంభించి పోయింది. దీంతో మండల ప్రజలు పనులకు ఆటంకాలు ఏర్ప డ్డాయి. రోజంతా ప్రజలు ఇండ్లకే పరిమితమైనారు. ప్రజలు అత్యవసరా పరిస్థితుల్లో మాత్రమే ఇంటి నుండి బయటకు వస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు మెరుపులతో ఈదురు గాలులతో మోస్తారు వర్షం కురవడంతో పిడుగులు పడే అవకాశం ఉందని, ఎప్పటికప్పుడు అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఫెంగాల్ తుఫాను తీవ్రత తగ్గుముఖం పట్టే వరకు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. తుఫాను కారణంగా వివిధ రకాల కూరగాయల పంటలు, పూల తోటలు, వరి పంట, వేరుశనగ పంట, నేలమట్టమవుతున్నాయని బాధ్యతలు వాపోతున్నారు. కొన్ని గ్రామాలలో విద్యార్థిని విద్యార్థులు ఉదయం పాఠశాలలకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## జడివానతో జనజీవనం అస్తవ్యస్తం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన పేంగల్ తుపాను కారణంగా శని, ఆది వారాలు జడివానల కారణంగా మండల ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. శనివారం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఆదివారం జడివాన కారణంగా ప్రజలు ఇంటినుండి బయటకు వెళ్లడానికి ఇబ్బందులు పడ్డారు. చలి పంజా ప్రజలపై విసరడంతో వృద్ధుల నుండి యువకులు దాకా చలికి బేజారు పడ్డారు. వెదురుకుప్పం మండలంలో పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు పడ్డాయి. వర్షాలు కారణంగా ప్రజలు, వ్యాపారస్తులు ఇబ్బందులకు లోనైనారు.

## చౌడేపల్లిలో 51.8 మిల్లీ మీటర్ల వర్ష పాతం నమోదు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ఫెంగాల్ తుఫాను ప్రభావితంతో కురుస్తున్న భారీవర్షాల కారణంగా మండలంలో 51.8 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు ఏఎస్ఓ భూపతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక వర్షపాతం కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పాతభవనాల్లో ఉండకూడదని, విద్యుత్ లైన్లు. ఫోల్స్‌కు దూరంగా ఉండాలని, ఏదైనా అత్యవసర పరిస్థితులలో చౌడేపల్లిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 9980532566 నెంబర్‌ను సంప్రదించాలని,తక్షణ సహాయ సహాకారాలు అందించబడునని ఆయన తెల్పారు.

## గోవిందపల్లిలో అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి



**కోట, మేజర్‌న్యూస్ :** మండలం సిద్దవరం గ్రామానికి చెందిన రాయపు సుధాకర్ అనే వ్యక్తి శనివారం రాత్రి సుమారు 9:30కు ఇప్పుడే బయటకు వెళ్లి వస్తానని చెప్పి ఇంకా రాకపోవడంతో తన కుటుంబ సభ్యులు ఆందోళన చెంది రాత్రి మొత్తం వెతకగా ఆదివారం ఉదయం సుమారు 9 గంటలకు గోవిందపల్లి గ్రామంలో ఉన్న మద్యం దుకాణం వెనుక ఉన్నటువంటి గుంతలో అనుమానసరితిలో మృతి చెందిన రాయపు సుధాకర్‌ని చూసిన తన కుటుంబీకులు కన్నీరు మున్నీరయ్యి అక్కడికక్కడే బాధతో తన కుటుంబీకులు కుప్పకూలారు చుట్టుపక్కల గ్రామస్తులు ఈ విషయం తెలుసుకొని పోలీసులకు ఇన్ఫామ్ చేయగా పోలీసులు ఘటనాస్థలికి వచ్చి సిద్దవరం, గోవిందపల్లి గ్రామస్తులని విచారించగా స్థానిక ప్రజలు ఏం చెప్పారంటే తనకు ఎటువంటి గొడవలు లేవని తను ఏ పార్టీకి సంబంధించిన వ్యక్తి కాదని తన పనేందో తను చూసుకుంటాడని చుట్టుపక్కల గ్రామస్తులు తెలిపారు. పోలీసులు రాయపు సుధాకర్ వయసు సుమారు ఎంత ఉండొచ్చని తన కుటుంబానికి సంబంధించిన వాళ్ళని అడగగా తన వయసు 49 సంవత్సరాలని చెప్పారు.

# ఏఆర్‌టి మందులు వాడితే హెచ్‌ఐవి సోకినప్పటికీ జీవించవచ్చు

### - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీహరి




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** డిసెంబర్ ఒకటి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఏపీ సాక్స్ వారి ఆదేశాలను సారం తిరుపతి జిల్లా కలెక్టర్ వారి అనుమతితో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ తిరుపతి జిల్లా వారి ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారి సహకారంతో ఎయిడ్స్ దినం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ యు శ్రీహరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ హెచ్‌ఐవి, ఎయిడ్స్ పైన అవగాహన కల్పించారు. క్రమం తప్పకుండా ఏఆర్‌టి మందులు వాడితే హెచ్‌ఐవి సోకినప్పటికీ జీవిత కాలాన్ని పొడిగించుకోవచ్చని తెలిపారు. కావున హెచ్‌ఐవి సోకినవారు క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఇచ్చే మందులు వాడాలని సూచించారు. డాక్టర్ రవి ప్రభు సూపర్‌ఇండెంట్ ఎస్ వి ఆర్‌ఆర్‌జిజిహెచ్ హాస్పిటల్ మాట్లాడుతూ ఈ సంవత్సరం థీమ్ టేక్ ద రైట్స్ పాత్ అంటే కమ్యూనిటీ అందరూ కూడా వారి యొక్క హక్కులు మార్గం ఎంచుకోవాలి అని తెలియజేశారు. అలాగే కమ్యూనిటీ అందరూ కూడా నియంత్రణ పద్ధతులు పాటించి హెచ్‌ఐవి వ్యక్తిని అరికట్టాలని తెలియజేశారు. రమేష్ తిరుపతి జిల్లా నెట్వర్క్ ప్రెసిడెంట్ కూడా మాట్లాడడం జరిగింది కమ్యూనిటీ వారి ఎదుర్కొన్న సమస్యలు తెలియచేసి వాళ్ళలాగే ఇతరులు హెచ్‌ఐవి బారిన పడకుండా అందరూ జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రెడ్డప్ప, వారి కళాబృందం డప్పుకొడుతూ పాటలు పాడుతూ అవగాహన కల్పించారు. డాక్టర్ చంద్రశేఖరన్ ప్రిన్సిపాల్ ఎస్వీ మెడికల్ కాలేజ్ మాట్లాడుతూ హెచ్‌ఐవి తో బాధపడుతున్న వారికి చికిత్స చేసేటప్పుడు కానీ అట్లాగే వారిపట్ల సమాజంలో వివక్షత లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్‌ఐవి పైన ఐఈసీ మెటీరియల్ను పోస్టర్ రూపంలో విడుదల చేయడం జరిగింది. అలాగే ఈ సంవత్సరంలో బాగా పనిచేసిన సిబ్బంది, ఎన్జీవోస్‌కి గుర్తింపు, ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి శ్రీనివాసరావు డిపిఎమ్ఓ, డాక్టర్ రూప్ కుమార్ డిస్టిక్ మలేరియా ఆఫీసర్, మోహన్ కుమార్ సీఈవో సెట్విన్, డాక్టర్ ఆనందరావు ఏఆర్టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి శ్రీనివాస రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### - ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామానాయుడు, జనమాల గురవయ్య

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో గత రెండు రోజులుగా బలమైన ఈదురుగాలలో వర్షాలతో తిరుపతి జిల్లాలో శ్రీకాళహస్తి. సత్తి వేడు. సూళ్లూరుపేట. గూడూరు నియోజకవర్గంలో రైతాంగం వేసుకున్న వరి పైరు ఇతర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. రైతులు చాలా నష్టాలకు గురైనరు ప్రభుత్వం వెంటనే స్థానిక అధికారులతో పరిశీలించి రైతులకు ఏ పంట ఎంత నష్టపోయిందో దాని ప్రకారం నష్టపరిహారం చెల్లించి విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోడ్లు పాడైపోయినట్లు రాకపోకలు అంతరవేర్పడే చోట రాకపోకలు సౌకర్యాలు కల్పించాలని కోరారు. వర్షానికి కొన్ని ఇండ్లు కొన్ని చెట్లు అక్కడకడ పడిపోయినాయి ఇండ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం ఇంటి నిర్మాణక అయ్యే ఖర్చులు ఇవ్వాలని. ఏదైనా మామిడి చెట్లు కొబ్బరి చెట్లు పడిపోయి ఉంటే వాటికి నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ కొత్తగా పంటలు వేసుకోవడానికి విత్తనాలు ఎరువులు పంట వేయడానికి అయ్యే ఖర్చులు రహితంగానికి వెంటనే ఇవ్వాలి. సహకార సంఘాల ద్వారా లోన్లు తీసుకొని కట్టలేకుండా ఇబ్బంది పడుతున్న రైతాంగానికి రుణమాఫీ చేయాలి అని కోరారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన వ్యవసాయానికి పెట్టుబడి 20 వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలి కౌలు రైతులను ఆదుకోవాలి తడిసిన ధాన్యం ఉన్న ఎడల ప్రభుత్వ వెంటనే కొనుగోలు చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు 25 కేజీలు ఉచిత బియ్యం ఇవ్వాలి ఇవ్వాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు కృషి




**యాదమరి, మేజర్ న్యూస్:** ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యాదమరి సి హెచ్ ఓ లక్ష్మీనారాయణ, డీపీఎమ్ఓ మనీ పిలుపునిచ్చారు. డిసెంబర్ 1వ తేదీ ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆరోగ్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని అంటించుకునే వేదని అని పట్ల ప్రజలు అవగాహన కలిగిన నాడు ఈ వ్యాధి బారిన పడకుండా ఉంటారని ప్రతి ఒక్కరికి హెచ్‌ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత వైద్య సిబ్బంది గా మనపై ఉందన్నారు. రక్త మార్పిడి, సురక్షితం కానీ లైంగిక దళితరాల వల్ల ఈ ఎయిడ్స్ వ్యాధి సంక్రమిస్తుంది అన్నారు. ర్యాలీ సందర్భంగా ఎయిడ్స్ వ్యాప్తి చెందకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కలిసికట్టుగా కృషి చేస్తామని వారి ద్వారా సిహెచ్ఓ లక్ష్మీనారాయణ, డిపిఎమ్ఓ మనీ లు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు లక్ష్మీపతి, సెల్వరాణి, ఎం ఎల్ హెచ్ పి లు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి మునిగిన వరిపంట



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో కురుస్తున్న ఫెంగాల్ తుఫాన్ భారీ వర్షాల కారణంగా మండలంలో చాలా చోట్ల వరి పంట నేలమట్టం అయ్యింది. తుఫాను వలన రైతులు అధిక సంఖ్యలో నష్టపోతున్నారు. చేతికి అందే సమయంలో తుఫాను రూపంలో పకృతి విలయతాండవం చేస్తుందని రైతులు వాపోయారు. నష్టపోయిన రైతులను ప్ధభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు కోరారు.

## నేడు మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నేడు తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపర్చాలని కమిషనర్ తెలిపారు.

## తుఫాను బాధిత రైతులను ఆదుకుంటాం

### - గాలి మురళినాయుడు



**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** మండలంలో తుఫాను బాధిత రైతులను ఆదుకుంటామని టీడీపీ మండల అధ్యక్షులు గాలి మురళినాయుడు హామీ ఇచ్చారు. ఫెంగల్ తుఫానుతో మండల పరిధిలో దెబ్బతిన్న పంటలను ఆధివారం ఆయన పరిశీలించారు. పంట నష్టం వివరాలు గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మురళినాయుడు మాట్లాడుతూ మండలంలో తుఫానుతో నష్టపోయిన రైతులను న్యాయం చేయాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. పార్టీలకు అతీతంగా రైతులందరికీ ప్రభుత్వం నుంచి సాయం అందేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక వర్షం కురిసేటపుడు రైతులు బయటకు వెళ్లకూడదని ఆయన కోరారు. పంచాయితీలలోని నాయకులు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అధికారులకు తెలిపారు.

## తైక్వాండో గ్రేడింగ్ టెస్ట్‌లో విద్యార్థులు ప్రతిభ




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీదేవి కాంప్లెక్స్ తైక్వాండో ట్రైనింగ్ సెంటర్‌లో ఆదివారం విద్యార్థినీ విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలను నిర్వహించారు. ఇందులో పసుపు, పసుపు-1, గ్రీన్, గ్రీన్-1, బ్లూ, బ్లూ -1 రెడ్ కేటగిరీలో బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో పలువురు క్రీడాకారులతో పాటు, ఎస్వి అరవింద కంటి ఆసుపత్రికి చెందిన నర్సింగ్ సిబ్బంది ప్రతిభ చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ మానసిక నిపుణులు డాక్టర్ అనుపమ హాజరై ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు వివిధ కలర్ బెల్టులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తైక్వాండో అనేది ఒక క్రీడ మాత్రమే కాదని మహిళలకు, బాలికలకు ఆత్మ రక్షణగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన నూతన స్పోర్ట్స్ పాలసీకి అనుగుణంగా ప్రతి ఒక్కరు జాతీయస్థాయిలో పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బెల్ట్ పరీక్ష నిర్వాకుడు మాస్టర్ గోపి నాయుడు, ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్ గీత, శిక్షకులు భవిష్య, సంజన పాల్గొన్నారు.

## పేదలకు వస్త్ర, అన్నదానం





**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జిత్తు జ్యువలరీస్ వ్యవస్థాపకుడు జేపీ.శనక్ రాజ్ 15వ వర్ధంతిని పుర స్కరించుకొని వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం పేదలకు వస్త్రదానం, అన్నదానం చేశారు. ఇందులో భాగంగా రుయా ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. అలాగే పుట్ పాత్ పై ఉన్న నిరాశ్రయులై అనాథలకు దుప్పట్లు, పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా జిత్తు జ్యువెలరీస్ అధినేత జితేందర్ మాట్లాడుతూ తన తండ్రి జయంతి, వర్ధంతి సందర్భంగా ప్రతి ఏటా పలు సేవా కార్యక్రమాలతో పేదలకు చేయూతనివ్వడం సంతోషకరంగా ఉందని తెలిపారు. తన తండ్రి సేవ దృక్పథాన్ని తాను కొనసాగించడం చాలా సంతృప్తిగా ఉందని తెలిపారు. తన తండ్రి నేర్పిన సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తానని తెలియజేశారు. దీనికి ముందు వారి తండ్రి చిత్రపటానికి కుటుంబ సభ్యులతో కలిసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, ప్రవీణ్, రాకేష్, రాజేందర్, యువరాజ్, పియూస్, రాజ్విర్, లీల, జస్వ, కాంత, రాఖీ, సుష్మ పాల్గొన్నారు.

## టైం లాండ్ వాచ్ షో రూమ్ ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్, తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని వివి మహల్ రోడ్ నందు ఆంధ్రప్రదేశ్ లోని బిగ్గెస్ట్ షోరూమ్ టైం లాండ్ వాచ్ షోరూమ్ ను ఆదివారం ప్రముఖులు చే ప్రారంభించారు. ఈ వాచ్ షో రూమ్ నందు అలెగ్జాండర్ క్రిస్ట్, వాలెంటైన్, టైంఎక్స్, టైంన్క్స్ నేషనల్, ఇంటర్నేషనల్ వివిధ రకాల కంపెనీలకు సంబంధించిన వాచీలు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే మా మా షో రూమ్ నందు వంద రూపాయలు నుండి 5 లక్షల రూపాయలు విలువ చేసి వాచీలతో పాటు, ఏటువంటి వాచ్ అయిన సర్వీస్ చేయగల టెక్నీషియేషన్స్ అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బత్తుల చంగల్ రాయల్, టిడిపి నాయకులు మబ్బు దేవ నారాయణరెడ్డి, కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణయ్య, షోరూమ్ మేనేజర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోట చెరువులను తహశీల్దార్ తనిఖీ



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలో ఆది వారం తహశీల్దార్ పర్యవేక్షణలో తుఫాను వల్ల చెరువుల పైన తనిఖీ నిర్వహించారు తహశీల్దార్ ఇందులో భాగంగా ఇరిగేషన్, అసిస్టెంట్ ఇంజనీరు ,ఇరిగేషన్ శాఖ వారి తో పాటు వీఆర్వోలతో కలిసి మండలం లోని ఇరిగేషన్‌కి సంబంధించి ప్రతి చెరువులని చూసేటందుకు తహశీల్దార్ వచ్చారు. అందులో భాగంగా ప్రస్తుతం మండలంలో తుఫాన్ వల్ల ఏ ఇబ్బందులు లేవని తెలిపారు. మండలంలోని 44 ఎంఐ ట్యాంకులలో 23 ట్యాంకులు పూర్తిగా నిండి వున్నవి. మిగిలినవి 75% ఉన్నాయని తెలిపారు.

## నీటి ప్రవాహంలో వాహన రాకపోకలు నిలిపేయండి

**దొరవారిసత్రం మేజర్‌న్యూస్ :** ఆర్అండ్ బి రోడ్లపై ఉధృతిగా ప్రవహిస్తున్న నీటి ప్రవాహంలో ఏ వాహనం వెళ్లకుండా, ప్రమాదాలు జరగకుండా ఆపేయాలని వీఆర్ఏలకు తహశీల్దార్ శైలాకుమారి' ఆదేశించారు. ఆదివారం తహశీల్దార్ సిబ్బందితో కలిసి తనియాలి బూదూరు గ్రామాల వైపువెళ్లే కాలంగి నదిపై ఉధృతంగా ప్రవహిస్తున్న నీటి ప్రవాహ ప్రదేశాన్ని పరిశీలించారు. ప్రవహించేనీటి మార్గం గుండా ఏ వాహనం వెళ్లకుండా ఆపేయాలని సూచించారు. ఏకొల్లు పంచాయతీ పరిధిలో ఉన్న వెదురుపట్టు గ్రామానికి వెళ్లే పాల కాలువ రోడ్డుపై ప్రవహిస్తున్న నీటిమట్టాన్ని పరిశీలించారు. ఈ రోడ్డు మార్గంలోను ఏ ఒక్క వాహనం కూడా నీటిలో వెళ్లకుండా కట్టడి చేయాలని, ప్రవహించే నీటిలో ప్రయాణించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని వెల్లడించారు. తహశీల్దార్‌వెంట వీఆర్వో వినయ్, అయ్యప్ప,తెలుగుదేశం పార్టీ నాయకులు నాగేంద్ర నాయుడు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండండి : చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ చైర్ పర్సన్




**చిత్తూరుఅర్బన్ మేజర్‌న్యూస్:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హక్కుల మార్గాన్ని అనుసరిద్దామని, నా ఆరోగ్యం నా హక్కు నినాదంతో ముందు కెళ్లాలని, ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని చుడా చైర్ పర్సన్ కటారి హేమలత తెలిపారు. ఆదివారం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి నుంచి గాంధీ విగ్రహం వరకు "ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ కార్యక్రమం చూడ చైర్ పర్సన్ మరియు డిఎం అండ్ హెచ్ ఓ డా .ప్రభావతి దేవి జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ నందు హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణకు నినాదాలతో అపోలో విద్యార్థులు గాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టి ప్రతిజ్ఞ నిర్వహించారు. తదనంతరం జెడ్పి మీటింగ్ నందు హెచ్ఐవి ఎయిడ్స్ పై కళా జాతర బృందం తో సమావేశంనిర్వహించడమైనది.ఈ సందర్భంగా చుడా చైర్ పర్సన్ మాట్లాడుతూ... చాలా మంది ఎయిడ్స్ వ్యాధి వచ్చినట్లయితే చాలా ఇబ్బంది పడుతుంటారని,ఎయిడ్స్ సోకిన వారిని ఎవరైనా వారిని చులకనగా చూసినట్లయితే రూ. లక్ష జరిమానా విధించబడుతుందని,ప్రజల్లో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడు తున్నామని, మందుతో పోలిస్తే ఎయిడ్స్ వ్యాధి తగ్గుముఖం పడుతుందని,ఎవరికైనా ఎయిడ్స్ వ్యాధి ఉన్నట్టు తెలిసినట్లయితే ముఖ్యంగా గర్భవతులు చెకప్ చేయించుకోవాలని, ఒకవేళ తల్లికి ఉన్నట్లయితే పిల్లలకి సోకకుండా చర్యలు చేపట్టేందుకు వీలుగా ఉంటుందని, ఎయిడ్స్ రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని,రాబోయే రోజుల్లో ఎయిడ్స్ నివారణపై చర్యలు తీసుకొని రాష్ట్రంలో ఎక్కడ ఎయిడ్స్ వ్యాధి లేకుండా చేసేందుకు చర్ల చేపడతామన్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ... నిశ్శబ్ధాన్ని ఛేదించి ప్రతీ ఒక్కరూ హెచ్.ఐ. వి.ఎయిడ్స్ వ్యాధి గురించి మాట్లాడుకున్నపుడే ప్రజల్లో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పై చైతన్యం వస్తుందని అన్నారు. ఈ సంవత్సరం 2024హక్కుల మార్గాన్ని అనుసరిద్దాం..నా ఆరోగ్యం నా హక్కు నినాదంతో ముందు కెళ్లాలనే అన్నారు.జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ మాట్లాడుతూ... దేశంలో ఉన్న ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులలో మన రాష్ట్రము రెండవ స్థానంలో ఉందని మన జిల్లాలో ఏ.ఆర్.టి.కేంద్రాల ద్వారా చికిత్స పొందుచున్న హెచ్.ఐ.వి. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు 6,381 మంది ఉన్నారని తెలిపారు. జిల్లాలో మొత్తం 9 ఐ.సి.టి.సి.కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నామని, వ్యాధిగ్రస్తులుకు ఏ.ఆర్.టి కేంద్రాల ద్వారా మందులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అవగాహనతోనే ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిని నియంత్రణ చేయడానికి వీలుందని పిలుపునిచ్చారు. హెచ్ఐవి/ఎయిడ్స్-సుఖ వ్యాధులపై ప్రతి సంవత్సరము డిసెంబర్ 1న ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. డిసెంబర్ 11వ తేదీ వరకు పాఠశాలలు, కళాశాలలు, స్వయం సహాయక బృంద సభ్యులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని రంగోలి పోటీలు, స్కిట్స్, ఫోక్ సాంగ్స్ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో అపోలో ప్రొఫెసర్ డాక్టర్ దీపిక, డిబిసిఎస్ డాక్టర్ అర్పిత, డాక్టర్ శిరీష ,డాక్టర్ లోకేష్, డాక్టర్ అనిల్, తదితర డాక్టర్లు, స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది, అపోలో విద్యార్థులు, ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

## నిజాలను నిర్భయంగా చెప్పే వారే విలేకరులు




**పలమనేరు మేజర్ న్యూస్ :** గంగవరం మండలంలోని సాయి బాలాజీ టవర్స్ నందు ఆదివారం ఏపి ఎమ్ఎఫ్ మీడియా ఫెడరేషన్ సమావేశం ఫౌండర్ దిలీబాబు, బాలాజీ అధ్యక్షతన సమావేశం జరిగింది. మొదట జ్యోతి ప్రజ్వలన చేసిసమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ చైతన్య ఆది కేశవులు, బిజెపి నాయకులు చిట్టిబాబు, జనసేన పార్టీ నాయకులు డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆదికేశవులు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా చెప్పే వారే విలేకరులన్నారు. ప్రజలకు సమాచారాన్నిఎప్పటికప్పుడు పత్రికల ద్వారా తెలుపుతారన్నారు. విలేకరుల సమస్యలను కూడా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అనంతరం ఏపీ ఎమ్ ఎఫ్ పౌండర్ ఢిల్లీ బాబు మాట్లాడుతూ మీడియా ఫెడరేషన్ సమావేశా లు ఆయా జిల్లాలలో నిర్వహిస్తున్నామన్నారు. విలేకర్ల సమస్యలు ప్రధానంగాఇంటి పట్టాలు, ఇన్సూరెన్స్, విలేకరులపై దాడులను అరికట్టాలన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు విలేకరులు ఎదుర్కొన్నారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో సీనియర్ జర్నలిస్టులను ఆహ్వానించి సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథిసమావేశం నిర్వహించారన్నారు. గతంలో విలేకరులకు అక్రిడేషన్లు మంజూరు చేసేవారు కారన్నారు. ఈ ప్రభుత్వంలోఅర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులుఅందిస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ ఏపీ విడిపోయిన తర్వాత సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎక్కడైనా ప్రమాదంలో జర్నలిస్టు మరణిస్తే వారి కుటుంబానికి 10 లక్షలు అందించేవారు. ఆ ప్రతిపాదనను ఇన్సూరెన్స్ 15 లక్షల నుండి 20 లక్షలకు పెంచాలని ఈ విషయాన్ని డైరెక్టర్ ఇమామ్ శుక్ల సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. అనంతరంజనసేన పార్టీ నాయకులుడాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విలేకరులు నిరంతరం ప్రజల కోసం కృషి చేస్తుంటారన్నారు. ఏదైనా సమస్యఉంటేదానినిప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారన్నారు. తాను విలేకరులకుఅండగా ఉంటానన్నారు. తాను త్వరలోనే పవన్ కళ్యాణ్ సమక్షంలో చేరుతానన్నారు. అనంతరం మాజీ డివైఇవో బిజెపి నాయకులు చిట్టిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ఒక్కరోజు సెలవు ఉంటుంది కానీ విలేకరులకు సెలవు అనే మాట ఉండదన్నారు. వారి కుటుంబీకులకుఏదైనా సమస్య ఉంటే పట్టించుకోరు. అలాంటి విలేకరులకు ప్రభుత్వం అలవెన్స్ ఇవ్వడం లేదన్నారు. అనంతరం పోలీసు రామ్మూర్తి మాట్లాడుతూ ఎక్క డైనా ప్రమాదాలు జరిగిన వెంటనే విలేకరులు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి కృషి చేస్తారన్నారు. అనంతరం చల్ల బోను శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రధానంగా విలేకరుల సమస్యలు పరిష్కరించడానికికృషి చేస్తానన్నారు. అనంతరంటిడిపి నాయకుడు పగడాల ప్రవీణ్‌కు మెమొంటో అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎమ్ఎఫ్ మీడియా కన్వీనర్ బాలాజీ, సోమశేఖర్ నాయుడు, ఎల్ సుబ్రహ్మణ్యం, రెడ్డిప్రసాద్, మోహన్, అనిల్ యాదవ్, వెంకటేష్, అలియాస్ వెంకీ, వినాయకం పాల్గొన్నారు.

## శాంతిపురంలో లయన్స్ క్లబ్ ఏర్పాటు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సేవా సంస్థ లయన్స్ క్లబ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్లబ్ ఏర్పాటునకు కుప్పం లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్స్ వారు సహకరించినట్లు అంతర్జాతీయ లయన్స్ క్లబ్ వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుప్పం ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మరమ్మత్ ఐఏఎస్ వారు పాల్గొన్నారు. అంతర్జాతీయ లయన్స్ క్లబ్ తరపున డిస్టిక్ గవర్నర్ లయన్ చంద్ర హెచ్ రెడ్డి, మొదటి వైస్ డిస్టిక్ గవర్నర్ లయన్ అశ్వత్ నారాయణ, రెండవ వైస్ డిస్టిక్ గవర్నర్ ప్రొఫెసర్ లయన్ ప్రతాప్ యాదవ్ పాల్గొన్నారు. శాంతిపురంలో ఏర్పాటైన లయన్స్ క్లబ్ కు మొట్టమొదటి ప్రెసిడెంట్గాగా లయన్ ఉదయ్, సెక్రటరీ బాబు, ట్రెషరర్ రవి ప్రసాద్‌ను ఎన్నుకున్నట్లు క్లబ్ సభ్యులు తెలుపుతూ లయన్స్ క్లబ్ తరపున ప్రతి ఒక్క పేదవారికి కూడా సేవ చేస్తూ ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని క్లబ్ సభ్యులందరూ కూడా ప్రమాణం చేస్తూ లయన్స్ క్లబ్‌ను సేవా కార్యక్రమాలతో శాంతిపురం ప్రాంతంలో మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐఏఎస్ వికాస్ మరమత్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన లయన్స్ క్లబ్ మన కుప్పం ప్రాంతంలో ఉన్న దానిద్వారా ఎంతోమంది కుప్పం ప్రాంత ప్రజలకు సేవలు అందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నూతన లయన్స్ క్లబ్ సభ్యులకు పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ కె . భక్తవత్సలా రెడ్డి క్లబ్ యొక్క నియమాలను తెలుపుతూ వారితో ప్రతిజ్ఞ చేయించి ప్రతి ఒక్కరికి బ్యాడ్జీలను అందించారు. ఈ కార్యక్రమంలో కుప్పం లయన్స్ క్లబ్ అడ్వైజర్ డా. ఎ. మహేష్, లయన్ డా. సురేష్, లయన్ సుధా ఎం ఎన్ రెడ్డి డిసిఎస్, రీజన్ చైర్పర్సన్ గోపికృష్ణ, జోన్ చైర్పర్సన్ లయన్.ఎన్. ఆర్.లోకేష్, కుప్పం లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ డా. సునీల్ రాజ్, పి.ఎస్. చరణ్, సత్తేంద్ర శేఖర్, పీ.జీ.సెల్వం, సెంథిల్, లెనిన్, నితిన్, డా రమేష్ , డా .కృష్ణమూర్తి,కుప్పం లియో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





సూర్య
www.suryaa.com
సోమవారం
॥ 02 డిసెంబర్ 2024 ॥
NELLORE నెల్లూరు

# నెల రోజులపాటు అయ్యప్ప స్వాములకు బిక్ష

- మెట్టా ఆధ్వర్యంలో రెండవ సంవత్సరం కొనసాగిన వైనం
- ప్రతిరోజు 15 రకాల వంటలతో బిక్ష వడ్డింపు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** గత నెల రెండో తేదీ నుంచి ఈనెల ఒకటో తేదీ వరకు తాళ్లపూడి గ్రామం షిరిడి సాయిబాబా మందిరం నందు కార్తీక మాసం ముగింపు వరకు అయ్యప్ప భక్తులకు బిక్ష కార్యక్రమాన్ని కొనసాగించారు. ఆదివారం నాటికి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. మాజీ ఎంపీపీ కీర్తిశేషులు మెట్టా చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులైన మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి ఈ కార్యక్రమం జరిగింది. గత సంవత్సరం బ్రహ్మదేవి గ్రామపంచాయతీలో ఇదే కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో భక్తులకు భిక్ష వడ్డించే ప్రక్రియలో ఇబ్బందులు రావడం వల్ల భక్తుల కోరిక మేరకు తాళ్లపూడి కేంద్రంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 30 రోజులపాటు దిగ్విజయంగా కార్యక్రమం జరిగింది. అయ్యప్ప భక్తులతో పాటు శివయ్య, భవాని, వెంకటేశ్వర స్వామి, పెంచలకోన నరసింహా స్వామి మాలలు ధరించిన భక్తులు కూడా భిక్ష పొందారు. ప్రతిరోజు అధిక సంఖ్యలో భక్తులు హాజరు కావడం జరిగింది. రుచి- శుచి అనే అంశంతో ఈ కార్యక్రమాన్ని జరిపారు. ప్రతిరోజు 12 గంటలకు ప్రారంభమైన భిక్ష కార్యక్రమం మధ్యాహ్నం రెండు గంటల



వరకు కొనసాగించారు. చివరి రోజు కూడా భక్తులు అధికంగా వచ్చారు. మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి దాతృత్వంతో ఈ కార్యక్రమం జరిగింది. ఆయనే స్వయంగా దగ్గరుండి భక్తులకు వడ్డింపు కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు. ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లు రాకుండా పరిశుభ్రమైన వాతావరణంలో సేవా కార్యక్రమం జరిపారు. స్వామియే శరణం అయ్యప్ప శరణం అయ్యప్ప అంటూ అయప్పులు పూజ కార్యక్రమాలు చేసి భిక్ష తీసుకున్నారు. ఈ కార్యక్రమం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తూ మెట్టా కుటుంబ సభ్యులను మనస్ఫూర్తిగా ఆశీర్వదించిఅయ్యప్ప స్వామి అష్టైశ్వర్యాలు కలిగించాలని దీవించారు.

# అయ్యప్ప స్వామికి మండల పూజలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** స్థానిక వేదయపాలెంలో వేంచేసియున్న వేద శాస్త్ర స్వామి అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి వారికి కేరళ సాంప్రదాయ కార్తీకమాస మండల పూజలు ఆదివారం మండల పూజలు ఘనంగా జరిగాయి. ఉదయం పాలాభిషేకం, మహాగణపతి హోమం, ఉష పూజ, నవకాభిషేకం, ఉచ్ఛపూజ, శ్రీ వేలి ఉత్సవం, సాయంత్రం మహాదీపారాధన, భగవతి సేవా, అత్తాళ్ళ పూజ, శ్రీ వేలీ ఉత్సవం, పడి కర్పూరం, హరివరాసనం, కార్యక్రమాలు కేరళ తంత్రులచే ఘనంగా జరిగాయి. మండల పూజల ఉభయ కర్తలుగా బొచ్చు కృష్ణమూర్తి ఝాన్సీ రాణి దంపతులు మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఉభయకర్తలుగా వెంకటేశ్వర నాయుడు భవాని దంపతులు రవిచంద్రరెడ్డి లహరి దంపతులు మల్లికార్జునెడ్డి సుభాషిని దంపతులు విశ్వనాథరెడ్డి హరిప్రియ దంపతులు వ్యవహరించారు. రాత్రి అయ్యప్ప స్వాములకు భిక్షా కార్యక్రమానికి కాటన్‌రెడ్డి వెంకటకృష్ణారెడ్డి, సీతమ్మ దంపతులు ఉభయ కర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గూడల శేషగిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య, కత్తి మోహన్ రావు, గడ్డం విజయకుమార్, పావళ్ళ ప్రసాద్, పలువురు అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇళ్లు..

# రోడ్డున పడ్డ కుటుంబం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని స్థానిక కనిసిరిపాలెం వద్ద ఓ ఇల్లు వర్షానికి కూలిపోయింది. బాధితులు నాగరాజు వివరాల మేరకు.. గత 15 సంవత్సరాలుగా తాము ఇక్కడే కాపురం ఉంటున్నారన్నారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షం దాటికి ఇల్లు నానడంతో నెరులిచ్చి ఒక్కసారిగా ఉదయం కూలిపోయిందని చెప్పారు. దీంతో తాము రోడ్డున పడ్డామని బాధితులు వాపోయారు. తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.

## ఆర్టీసీలో ఐఈసీ స్టాల్స్ ఏర్పాటు




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా జరుగుతున్న హెచ్ఐవి, ఎయిడ్స్ అవగాహనా కార్యక్రమాలలో భాగంగా నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్‌లో ఐఈసీ స్టాల్‌ను ఆదివారం ఏర్పాటు చేశారు. నెల్లూరు ఆర్టీసీ డిపో మేనేజర్ మురళి ప్రారంభించిన ఐఈసీ స్టాల్ నందు హెచ్ఐవి, సుఖవ్యాధులు, రక్తదానంకి సంబంధించి పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందని, ఉచితంగా హెచ్ఐవి రక్త పరీక్ష చేస్తారని ఈ స్టాల్ వారం రోజులు ఉంటుందని జిల్లా లెప్రసి, ఎయిడ్స్ అండ్ టిబి ఆఫీసర్ ఎస్.కె ఖాదర్ వలీ తెలిపారు.

# ఆత్మకూరు మెయిన్‌రోడ్డు గుంతలమయం.. అవస్థలపర్వం



సోమశిలరోడ్డు సెంటర్‌లో గుంతలు



మున్సిపల్ కార్యాలయం ఎదుట గుంతలు



ఆర్టీసీడిపో సమీపంలో గుంతలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఆర్టీసీడిపోనుండి సోమశిల రోడ్డు సెంటర్ వరకు మెయిన్‌రోడ్డు దశాబ్దకాలంగా విస్తరణకు నోచుకొనక ట్రాఫిక్ అవస్థలతో జనాలు సతమతమవుతుండగా ఈరోడ్డు అడుగడుగునా గుంటలుపడి గోతులమయమై జనాల అవస్థలు వర్ణనీతాతంగా ఉన్నాయి. ఈరోడ్డును విస్తరించి అందరికీ సౌకర్యవంతంగా ఉంచాలని 13సంవత్సరాల క్రితం నిధులు మంజూరుచేయంచి మద్యలో డివైడర్లు, సెంట్రల్‌లైటింగ్ వేయించేలా ఆదేశాలిచ్చారు. కాగా కొందరు రోడ్డు అంచున భవనాలున్న వారు అభ్యంతరాలు తెలుపడం, కోర్టుద్వారా స్టేలు తేవడం, స్టే విరమణ అయ్యాక నిధులకొరత వెరసి ఈరోడ్డు విస్తరణకు పట్టిన గ్రహణం వీడడం లేదు. కాగా ఈరోడ్డుకు అడుగడుగునా లోతైన గుంటలు పడి వాహనాకారులు, పాదచారులు నానా అవస్థలు పడుతున్నారు. రోడ్డు విస్తరణ జరుగకపోగా కనీసం ఉన్నరోడ్డునైనా మరమ్మత్తులు చేయాలన్న ఆలోచన అటు ఆర్అండ్‌బి అధికారులకు కానీ, మున్సిపల్ పాలకులకుకానీ కలుగలేదు. రెవిన్యూ డివిజన్, మున్సిపల్ కేంద్రంగా ఉన్న ఆత్మకూరు పట్టణంలో మెయిన్‌రోడ్డు నిత్యం వందలాది వాహనాలు తిరుగుతూ రద్దీగా ఉంటుంది. ప్రతినిత్యం ఈరోడ్డుపై సోమశిలరోడ్డు సెంటర్, పోలీస్‌స్టేషన్ ఎదుట ట్రాఫిక్ గంటలకొద్దీ స్థంభిస్తుంటుంది. ఇదే రోడ్డుపై పెద్దపెద్ద టర్బోలు కూడా ఇసుకలోడుతో వెళుతుంటాయి. ఇక ఈరోడ్డుకు పడిన గుంటలతో అన్నివాహనాల వారు ఇబ్బంది పడుతుండగా ద్విచక్ర వాహనదారులు మరింతగా ఇబ్బంది పడుతూ వర్షాల సమయంలో ప్రమాదాలకు గురవుతుంటారు. నిత్యం ఇదే రహదారిపై నడిచే ఆర్అండ్‌బి అధికారులు, మున్సిపాలకులు ఏమాత్రం స్పందించకపోతుండడం అత్యంత విచారకరం. ఇటీవల ఆత్మకూరు శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈ రోడ్డు ఇబ్బందికరంగా ఉన్నందున త్వరలో విస్తరణకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అయితే ఆపనులు జరిగేలోగా గుంటలతో తీవ్ర ఇబ్బందికరంగా ఉన్న ఆ రోడ్డుకు మరమ్మత్తులు చేయించి ఇబ్బందులు తొలగించాలని జనాలు కోరుతున్నారు.



ఎల్ఐసి కార్యాలయం సమీపంలో గుంతలు